# అన్నదాతకు మొబైల్‌లో సలహాలు

## ప్రయోగాత్మకంగా అమలు

సోమారం, (నేరేడుచర్ల), న్యూస్‌టుడే:రైతులకు మొబైల్ సలహాల ద్వారా మేలు జరుగుతుందని మీడియాలాబ్ ఏషియా ఎం.డీ డాక్టర్ రామరాజు అన్నారు. సోమవారం నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలో మొబైల్ సలహాలకు సంబంధించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్), ఎన్.ఏ.ఐ.సీ న్యూఢిల్లీ వారి సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించుకొని రైతులకు వ్యవసాయ సమాచారం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 12రాష్ట్రాల్లోని 57 ఎంపిక చేసిన గ్రామాల్లో 1381 మంది రైతులను సర్వేచేసివారి ఇంటరాక్టివ్ ఇన్ఫర్మేషన్ డెసిమేషన్ సిస్టమ్ (ఐఐడీఎస్) మోడల్‌ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ మోడల్‌ని పరీక్షించేందుకు కృషి విజ్ఞాన కేంద్రాల సహకారంతో నల్గొండ, నెల్లూరు జిల్లాలలోని ఎంపిక చేసిన ఆరు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో సోమారం, ముప్పారం, బాలెంల గ్రామాలు ఇందుకోసం ఎంపిక చేసినట్లు చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పున్నారావు మాట్లాడుతూ మాతృభాషలో సందేశం వస్తుందన్నారు. 630 కేవీకేల పరిధిలో ఈపథకం అమలు చేయాలన్నది లక్ష్యంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఆర్. హెర్మాన్, మిర్యాలగూడ ఏడీఏ జి.శ్రీధర్‌రెడ్డి, ఏవో డి.చంద్రయ్య, గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగులు పి.అనూరాధ, వెంకన్న, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త భానుప్రకాష్, వీఆర్వో చకిలం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



మొబైల్‌ద్వారా సలహాలపై వివరిస్తున్న డాక్టర్ రామరాజు